**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:293 | శనివారం , మే 24 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00






# ఎన్నికలప్పుడే రాజకీయాలు... అందరినీ కలుపుకుని పోతా

» కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
» నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
» వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
» జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

**రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా**

**సంగారెడ్డి,మే 23**
ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు.

2లో..



## ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే ఉలుకు ఎందుకు?: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్:**
కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

2లో..




## హైదరాబాద్‌లో కోవిడ్ కేసు నమోదు

**హైదరాబాద్:**
నగరంలో కోవిడ్ కేసు నమోదైంది. కూకట్‌పల్లిలో డాక్టర్‌కు కరోనా పాజిటివ్‌గా తేలింది. వైద్యుడు నాలుగు రోజులుగా జలుబు, దగ్గు, జ్వరంతో బాధ పడుతున్నారు.





## కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా

» కాంగ్రెస్ వదిలిన బాణం అంటూ బండి సెటైర్స్
» కవిత లేఖ డ్రామా వెనక రేవంత్ : రఘునందన రావు

**హైదరాబాద్,మే 23:**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు స్పందించారు. తాజాగా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ- ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

మిగతాద్ది 2 లో

## సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన.. పలువురు కేంద్రమంత్రులతో భేటీ





దిల్లీ: ఏపీ సీఎం చంద్రబాబు దిల్లీ పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా శుక్రవారం పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ అయ్యారు. తొలుత కేంద్ర పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలతో కలిసి సమావేశమయ్యారు. రాష్ట్రంలో సోలార్ ప్రాజెక్టులు, ప్రధాని సూర్యఘర్ పథకం అమలుపై ప్రహ్లాద్ జోషితో చంద్రబాబు చర్చించారు. అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఆర్ పాటిల్‌తో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రానికి చెందిన వివిధ అంశాలపై వారితో చర్చించారు.



2 లో

## వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

- లేఖను సృష్టించాల్సిన పని రేవంత్‌కు ఎందుకు?
- బిఆర్ఎస్ డ్రామాలో భాగమే కవిత లేఖ: కోమటిరెడ్డి

**హైదరాబాద్,మే 23 :**
ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో హైడ్రా కూల్చివేతలు..



హైదరాబాద్: హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్‌లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. నాలాను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను అధికారులు నేల మట్టం చేశారు.వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడి పక్కన నాలాపైన ఆక్రమణలను హైడ్రా అధికారులు గుర్తించారు. నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్టు హైడ్రా అధికారులు తెలిపారు. దీంతో, రంగంలోకి దిగిన హైడ్రా.. నాలాపై నిర్మించిన నిర్మాణాలను, షెడ్లను కూల్చివేసింది. 500 గజాలకు పైగా స్థలంలో నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి.

## కేసీఆర్ దేవుడు..ఆయన చుట్టూ కొన్ని దయ్యాలున్నాయి - ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపిన ఎమ్మెల్సీ కవితపై లేఖపై ఆమె స్పందించారు.. ఆ లేఖ రాసింది నేను ..అయితే నా తండ్రి, బీఆర్ ఎస్ నేత, మా పార్టీ అధినేతకు రాసిన లేఖ బయటికి రావడం బాధకరమన్నారు.

# ఎన్నికలప్పడే రాజకీయాలు... అందరినీ కలుపుకుని పోతా

మొదటిపేజీ తరువాయి
ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు- కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఐఊర, ఇఉర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

మొదటిపేజీ తరువాయి
కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ- చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు- బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? భారాసలో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్‌లో కోవిడ్ కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి
తలనొప్పి, ఒళ్లు నొప్పులు, రుచి, వాసన లేకపోవడం వంటి లక్షణాలు ఉండటంతో.. అన్నిరకాల పరీక్షలు చేయించగా.. కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ పేర్కొంది. మరోవైపు, ఢిల్లీలో కోవిడ్ కలకలం సృష్టిస్తోంది. ఇప్పటివరకు 23 కేసులు నమోదయ్యాయి.

కాగా, కోవిడ్ మొదటి వేవ్ 2020 ఏప్రిల్ నుండి 2021 మార్చి వరకు కొనసాగింది. యంత్రాంగం ఎంత కష్టపడినా వైరస్ వ్యాప్తికి అడ్డుకట్ట పడలేదు. లాక్‌డౌన్ సడలింపు వేళలో ప్రజలు నిత్యవసరాల కోసం రావడం, ఇతర ప్రాంతాలకు వెళు ్ఒడడం.. ఆ సమయాన జాగ్రత్తలు పాటించకపోవడంతో కేసులు గణనీయంగా పెరిగాయి. మొదటి వేవ్‌లో కరోనా వ్యాక్సిన్ రావడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. తొలుత ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు వ్యాక్సిన్ అందించిన ప్రభుత్వం.. ఆతర్వాత అందరికీ ఇవ్వడానికి రెండేళ్లు పట్టింది.కోవిడ్ రెండో వేవ్ 2021 ఏప్రిల్‌లో ప్రారంభం కాగా డిసెంబర్ వరకు కొనసాగింది. ఈ వేవ్‌లో తెలంగాణ వ్యాప్తంగా పరిశీలిస్తే ఖమ్మం జిల్లానే ఎక్కువ తల్లడిల్లింది. కోవిడ్ సోకిన రెండు, మూడు రోజులకే కొందరు మృతి చెందడమే కాక వృద్ధుల మరణాలు గణనీయంగా నమోదయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో పడకలు సరిపోక చికిత్స అందకపోవడంతో గంటల్లోనే ప్రాణాలు వదలడం సాధారణంగా మారింది. దీనికి తోడు చాలాచోట్ల ఆక్సిజన్ కొరత ఏర్పడింది.

# ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే ఉలుకు ఎందుకు?: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి
సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు.

“బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలున్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలి” అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ-దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి-కై-నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

# కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు.

అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు- అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు.కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు- కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# గుంజిన ఏరులో అమరణ నిరాహార దీక్ష

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మే 23
జనసముద్రం న్యూస్




అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలంలో స్థానిక నరసరావుపేట, శాంతినగర్, మధ్యలో గల గుంజన ఏరులో... కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా అఫీషియల్ స్పోకెన్ పర్సన్ డాక్టర్ సయ్యద్ అహ్మద్ దీక్ష కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి రైల్వేకోడూరు ప్రజలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వర్షాకాలంలో గుంజన ఏరు ఉదృతంగా ప్రవహిస్తూ తన దిశను మార్చుకొని స్థానిక నివాసాల పైకి గత ఎనిమిది సంవత్సరాల నుండి నిరంతరాయంగా ప్రవహిస్తోంది..ఈ ఎనిమిది సంవత్సరాల లో ఎంతోమంది తమ ఆస్తులను తమ గృహాలను కోల్పోయి ఎటు వెళ్లాలో తెలియక తమ జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి అంటూ తెలియజేశారు.. అంతేకాకుండా ఈ ప్రవాహం మరింత విజృంభిస్తూ మరిన్ని గృహాల మీదికి రావడం వారి ఇల్లు కోల్పోవడం జరుగుతుందని వాపోయారు, గత ప్రభుత్వాలు ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని చెప్పి అమాయక ప్రజల ఓట్లు వేయించుకొని మీనమేషాలు లెక్కిస్తూ వచ్చారు.కూటమి ప్రభుత్వం కూడా ఇలాంటి వాగ్దానమే చేసి, వచ్చిన ఆరు నెలల్లో సేఫ్టీ వాల్ నిర్మిస్తామని చెప్పి గత ప్రభుత్వాలు మాదిరిగానే సమయాన్ని వృథా చేస్తూ వస్తున్నారు.దీని తక్షణ కార్యచరణ జరగాలని తెలియజేశారు, గతంలో ప్రజలకు సయ్యద్ అహ్మద్ రైల్వే కోడూరు మండల అధ్యక్షునిగా ఉన్నప్పుడు జనసముద్రం న్యూస్ పేపర్లో ఈనెల 22వ తేదీన గుంజినేయర్లో అమర నిరాహార దీక్ష అంటూ వాగ్దానం చేసి ఉన్నారు... ప్రొటెక్షన్ వాలు నిర్మించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ప్రెస్ నోట్ వదిలి ఉన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కావస్తున్న ఇటువంటి కార్యచరణ చేయకపోగా...!!ప్రజలను ఇంకా మభ్యపెడుతుంటే.. ఆరోగ్యం బాగాలేని సయ్యద్ అహ్మద్ ప్రజల ప్రాణాలు ముఖ్యమని దీక్షకు దిగారు. మరి ఈ సందర్భంగా ప్రొటెక్షన్ వాలు నిర్మించనిదే ఇకనుండి లేచే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు, అధికారులు ఏం అవస్థలు పడతారో తెలీదు కానీ... వెంటనే భూమి పూజ స్టార్ట్ చేసి తక్షణమే పనులు ముద్దులు పెట్టాలని మీడియా ముఖంగా తెలియజేశారు. లేకపోతే ఈ దీక్ష ఆమరణ నిరాహారదీక్షకి కంటిన్యూ చేస్తామని హెచ్చరించారు.ఇందుకు సంఘీభావంగా రైల్వే కోడూరు ఇన్చార్జి గోశాల దేవి గారు పూలమాల వేసి దీక్ష ప్రారంభించారు.మరియు కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరి శాంతయ్య గారు దీక్ష కార్యక్రమాలు పూర్తిగా చేపట్టి దీక్షను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోకెన్ పర్సన్ డాక్టర్ సయ్యద్ అహ్మద్..!
గుంజినేయరికి ప్రొటెక్షన్ వాల్ ప్రారంభించె అంతవరకు నా అమరణ నిరాహార దీక్ష ఆగదు..!!
ప్రజలకు ఇచ్చిన మాట తప్పేది లేదు... మా కాంగ్రెస్ పార్టీ మడమ తిప్పేది లేదు..!!










22 తేదీ నుండి రైల్వేకోడూరు గుంజన

# కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు ఘన సన్మానం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్, టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 23**



హుజురాబాద్ పట్టణంలోని స్థానిక న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ ఫోటోకాన్ కరాటే డు అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో బెల్ట్ మెరిట్ టెస్టులో కరాటే విద్యార్థులు విజయం సాధించిన సందర్భంగా విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనైనది. ఇట్టి సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్,తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, బెల్ట్ మెరిట్ టెస్టులలో విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ను తన వృత్తిగా ఎంచుకొని ఎంతోమంది విద్యార్థుల ను తీర్చిదిద్దుతు వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న కృషీవలుడు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ను మనస్ఫూర్తిగా అభినందించి నారు. కరాటే విద్యార్థులను మానసికంగా పరిపక్వత చెందునట్లు చేయడమే కాకుండా శారీరకంగా దృఢ పరుస్తుందని, అదేవిధంగా కరాటే పిల్లలలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తూ వారు సమాజంలోని ఏ సమస్యనైనా ఎదుర్కోవడానికి సంసిద్ధులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తూ తమను తాము రక్షించుకోవడానికి కరాటే దోహదపడుతుందని వారు విశ్వాసాన్ని వ్యక్తపరిచినారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా గణేష్,అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్ ,ప్రైవేట్ కాలేజ్ ప్రిన్సిపాల్ పెండ్యాల రాజిరెడ్డి, కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ , బత్తుల రాజుకుమార్, టి.గోపాల్, కరాటే మాస్టర్లు ఎస్కే జానీ, శ్రీనాథ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# మోడీ పాలనలో పెట్టుబడిదారులకు రాయితీలు,పేదలకు భారాలు





- ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.23) జనసముద్రం న్యూస్ ఆలేరు:-**

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వము అధికారం చేపట్టిన నాటి నుండి పెట్టుబడిదారులకు,కార్పొరేట్ శక్తులకు రాయితీలు కలిపిస్తూ పేదలకు మాత్రం బారాలు మోపుతున్నారని గ్రామీణ పేదలకు బువ్వ పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొల్లనకొండ గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కార్మిక సమస్యలను తెలుసుకొని అనంతరం వారి ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రజలపైన భారాలు మోపడం తప్ప వారికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. దేశవ్యాప్త పోరాట ఫలితం 2005లో వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి అనేక రకాలైన కొర్రీలు పెడుతూ కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కూలీలకు రోజు కూలీ 600 ఇవ్వమంటే 307 రూపాయలు నిర్ణయించ 150 వందల నుంచి 200 రూపాయలు ఇవ్వడం ఏమిటి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 6 కోట్ల పని దినాలు అవసరం ఉంటే 3 కోట్ల పని దినాలను కల్పించడమేమిటి అని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని నర్సింహ ప్రశ్నించారు. చట్టంలో కార్మికులు తాగడానికి నీళ్లు,నీడ కోసం టెంటు,మెడికల్ కిట్టు లాంటి మౌలిక సౌకర్యాలు ఉంటే వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి కొత్త జాబ్ కార్డులు ఇచ్చి నూతన పనిముట్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని,ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని,చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని కోరారు. వీటి సాధన కోసం 30వ తేదీన నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్,మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ,సంఘం నాయకులు మధ్యపురం ఉప్పలయ్య ఫీల్డ్ అసిస్టెంట్ గంధమల్ల రామచంద్రం,ఉపాధి హామీ కార్మికులు సందపెల్లి అండాలు,ఆనందం,గుర్రం లావణ్య,గంధమల్ల మహేశ్వరి,మౌనిక,బాకీ మమత,బోడ యాదగిరి,బలంతుల చంద్రయ్య, కల్యూరి సుజాత,కాస ఎల్లమ్మ,గంధమల్ల ఆదాం,కవిత,బొవనగిరి కుమార్,కళ్యాణి,బోడ అంజయ్య, లక్ష్మి, బాకీ ప్రేమలత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల నాయకత్వాన్ని బలోపేతం చేయాలి





- మల్లీశ్వరి వీలీడ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.23) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:-**

మహిళలు అన్ని రంగాలలో ముందుకెళ్లేందుకు గాను నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు వీలీడ్ ప్రోగ్రామ్ ద్వారా కృషి చేస్తున్నామని వీలీడ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మల్లీశ్వరి అన్నారు. శుక్రవారం రోజున బోస్కో సేవా కేంద్ర యాత్ర సంస్థల సంయుక్త నిర్వహణలో మహిళల జీవనశైలి – ఆరోగ్యం,పరిశు భ్రత పై యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మల్లీశ్వరి మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో చాలా అవగాహన కలిగిఉండాలని ఇందుకోసం బోస్కో సేవా కేంద్రం,యాత్ర సంస్థల ద్వారా ఈ మండలంలో పనికేబిస్తున్నామని అన్నారు. మహిళలు ముఖ్యంగా స్థానిక ఆశా మరియు అంగన్వాడీ సిబ్బంది సేవలు సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీ స్త్రీలు,బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. యాత్ర సంస్థ డైరెక్టర్ సురుపంగ శివలింగం మాట్లాడుతూ మహిళా సమగ్ర సాధికారత కోసం అందరుకలిసిరావాలని సామాజిక,ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో సైతం సమానవాట కోసం కృషి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.మంజుల,మాధవి,శ్రీలత,శోభ లతో పాటు సుమారు డెబ్బై ఐదు మంది మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి జన్మదినం సందర్భంగా పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినీటోగ్రాఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేద ప్రజలు ఆపదలో ఉంటే తానే ఆపదలో ఉన్నట్లుగా భావించి అనునిత్యం ప్రజల మధ్య పేద ప్రజలకు సేవలు చేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉన్నతమైన చదువులు చదివించి డాక్టర్లను ఇంజనీర్లను పైలెట్లను చేసిన ఘనత శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి దక్కుతుందని అన్నారు ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి పాత్ర కీలకమని అన్నారు మహాత్మ గాంధీ యూనివర్సిటీ బ్రాహ్మణవెల్ల ప్రాజెక్ట్ శ్రీశైలం సొరంగం పనులు బీబీనగర్ ఎమ్స్ ఆస్పత్రి కోసం ఎంపీగా ఉన్న సమయంలో 1300 కోట్లు నిధులు తీసుకొని వచ్చి ఆసుపత్రిని అభివృద్ధి చేయించడం జరిగింది రాష్ట్రంలో అనేక రోడ్లను ఫోర్ లైన్లుగా మార్చి గౌరెల్లి టు భద్రాచలం వయా చత్తీస్గఢ్ రోడ్లు వేయించడం మండల కేంద్రాలకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా డబల్ రోడ్డు గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యం సులభంగా చేసిన ఘనత కుమార్ రెడ్డి వెంకట్ రెడ్డి గారికి దక్కుతుందని అన్నారు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారికి గారికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మరి ఉన్నతమైన పదులను అలంకరించాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కైరవకొండ వెంకటేష్ రాచమల్ల రమేష్ శిగ నరేష్ గౌడ్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ పల్లెలరా యాదగిరి దాసరి మధు గ్యాస్ చిన్న బండారు రవివర్ధన్ డాకురి ప్రకాష్ చిన్నగారి బలరాం జువ్వాడి శ్రీధర్ గౌడ్ రషీద్ షానూర్ బట్టు మహేందర్ లింగం సత్తి సాయి ప్రభాకర్ గంగారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భాదితులకు పరిహారం అందించిన ఎమ్మెల్యే బిఎమ్ఆర్



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే24)**

తాండూరులో నర్సింగ్ కళాశాల నిర్మాణంలో సర్వే నెంబర్ 52/7లో మూడు ఎకరాల భూమి కోల్పోయిన బాధిత భూపట్టాదారులు కేతవత్ మల్కిబాయ్,కేరీబాయ్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి పరిహారంగా రూ.54,00,000/- సంబంధించిన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమములో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్, డిపిసిసి మాజీ అద్యక్షులు పట్లోళ్ల నర్సిములు,తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హబీబ్ లాల,మాజీ కౌన్సిలర్లు రాము,ప్రభాకర్ గౌడ్,యువ నాయకులు తధితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులని ఆశీర్వదించిన తాండూరు ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 24)**

తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్స్, వినాయక కన్వెన్షన్,బాలాజీ, వెంకోబ,గగ్రాని,కింగ్స్ ప్యాలెస్ మరియు వీరారెడ్డి పల్లి గ్రామంలో జరిగిన పలు వివాహ,శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విరితో పాటు తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,డిపిసిసి మాజీ అధ్యక్షులు పట్లోళ్ల నర్సిములు, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హబీబ్ లాల,కోట్‌పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి,మాజీ కౌన్సిలర్లు రాము, ప్రభాకర్ గౌడ్,యువనాయకులు తధీతరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎ సి పి మాధవి.



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 23**

హుజురాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి)గా వి . మాధవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా, ఆమె కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏసిపి మాధవి, కమిషనర్ గౌస్ ఆలంకు పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఏసిపి మాధవికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమెకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. హుజురాబాద్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మాధవి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఏసిపి మాధవి మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌఎస్ ఆలం మార్గదర్శనంలో పని చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# బీబీనగర్ బ్రిడ్జి పైనుంచి కారు బోల్తా

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.23) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ బ్రిడ్జిపై నుంచి కారు బోల్తా పడడంతో నలుగురికి తీవ్రగాయాలైన ఘటన బీబీనగర్ లో జరిగింది. స్థానికుల తెలిపిన వివరాలప్రకారం...వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు వెళు న్న ఆల్టో కారు అదుపుతప్పి బ్రిడ్జి పైనుంచి బోల్తా పడింది. నలుగురికి తీవ్ర గాయలుకాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. క్షతగాత్రులను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# రాష్ట్రంలోని సర్కారీ దవాఖానల్లో పనిచేసే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కష్టాన్ని కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారు.

- జి. ఓ ప్రకారం 15,600, కార్మికుల కష్టార్జితం, కాంట్రాక్టర్ల జేబులోకా?
- సిబ్బందిని ఇబ్బంది పెడుతు శ్రమ దోపిడికి పాల్పడుతూ రాక్షసానందం పొందుతున్న వైనం.
- మద్దెల దినేష్

**జనసముద్రం న్యూస్ : మే 23 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

రాష్ట్రంలోని సర్కారీ దవాఖానల్లో పనిచేసే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కష్టాన్ని కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని ఇచ్చే అరకొర జీతంలోనూ కోత పెడుతున్నారని పెద్దపల్లి జిల్లాకు చెందిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ వారి లెక్కల్లో మాత్రం పూర్తిగా చెల్లిస్తున్నట్లు చూపుతున్నారని ఇలా నెలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.2.60 కోట్లకు పైగా దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సర్కారీ దవాఖానాల్లో 10 వేల మందికిపైగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ విభాగాల్లో పనిచేస్తున్నారన్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే సుమారు 4 వేల మంది ఉన్నారు. మొదట్లో వీరికి వేతనాలు చాలా తక్కువ. ఆ తర్వాత పీఆర్సీ మేరకు వేతనాలు పెంచారు. ఈ మేరకు 11 జూన్ 2021న అప్పటి ప్రభుత్వం జీవో నంబరు 60 విడుదల చేసింది. గ్రేడ్-1 వర్కర్ల కింద వచ్చే వీరికి



రూ.15,600 వేతనం ఇవ్వాలని పేర్కొంది అన్నారు. ఇందులో పీఎఫ్, ఈఎస్ఐ క్రింద రూ.3,507 కట్ చేయాలని మిగిలిన రూ.12,093ను వర్కర్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి. కానీ అలా జరగడం లేదు. ప్రస్తుతం కేవలం రూ.11,000 మాత్రమే జమ చేస్తున్నారు. మిగిలిన రూ.1,093 మ్యాన్‌పవర్ ఏజెన్సీల కాంట్రాక్టర్లు నొక్కేస్తున్నారని ఆరోపించారు. ఇదొక్కటే కాదు నిబంధనల మేరకు వర్కర్ల వేతనాల నుంచి పీఎఫ్ కింద 12 శాతం, ఈఎస్ఐ క్రింద 0.75 శాతం మాత్రమే కట్ చేయాలి. దీనికి మ్యాన్‌పవర్ ఏజెన్సీ పీఎఫ్ లో తన వాటా కింద 13.25 శాతం, ఈఎస్ఐ కోసం 4 శాతం జమ చేయాలి. వర్కర్లు, ఏజెన్సీ వాటా కలిపి 30 శాతం ఉండాలి. కానీ మొత్తం 30 శాతాన్ని వర్కర్ల వేతనాల్లోనే కోత పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు ప్రతి నెలా సుమారు రూ.2.60 కోట్లు కోల్పోతున్నారు. దీనిపై కార్మిక సంఘాల నేతలు పలుమార్లు వైద్య విద్య సంచాలకులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గతేడాది కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిని కలసి జీవో ప్రకారం వేతనాలు అందడం లేదని, చర్య తీసుకోవాలని కోరారు. అయితే గత సర్కారు స్పందించలేదు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో మరోమారు కార్మికులంతా ఇటీవల డీఎంఈని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర కార్మిక శాఖ ఉన్నతాధికారులకు కూడా లేఖలు రాశారు. కార్మికుల వేతనాల నుంచి పీఎఫ్, ఈఎస్ఐ పేరిట కట్ చేస్తున్న మొత్తాన్ని కూడా సరిగా జమ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒక్కో కార్మికుడి వేతనం నుంచి ఆ రెండిటి పేరిట రూ.5,507 కట్ చేయడం సరికాదన్నారు. పడకల సంఖ్యకు తగ్గట్లు సిబ్బంది ఏరీ ప్రభుత్వం నిబంధనల ప్రకారం సర్కారీ దవాఖానల్లో ప్రతి వంద పడకలకు కచ్చితంగా 45 మంది శానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ సిబ్బంది ఉండాలి. కానీ ఎక్కడా కూడా ఈ నిష్పత్తిలో వర్కర్లు ఉండటం లేదు. గత ప్రభుత్వ హయాంలో వీరికి న్యాయం జరగలేదు కనీసం ఈ కొత్త ప్రభుత్వమైనా న్యాయం చేయాలి అని డిమాండ్ చేసారు. పీఎఫ్, ఈఎస్ఐ వాటాను కూడా వర్కర్ల వేతనాల నుంచే కట్ చేయడం అన్యాయం. దీనిపై డీఎంఈ , కార్మిక శాఖ కమిషనర్ స్పందించాలని, వారికి కనీసం కొత్త ప్రభుత్వమైనా అన్ని విధాలుగా న్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు. కార్మికులు కష్టాన్ని శ్రమను దోచుకుంటున్న, మరియు నెల నెల కార్మికులకు వేతనాలు ఇవ్వని కాంట్రాక్టు సంస్థలను బ్లాక్ లీస్టో పెట్టాలని దినేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అవగాహన కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ మే (24)**

పెద్దేముల్ మండలంలోని రైతు వేదికలో వ్యవసాయ పరిశోధన కేంద్రం తాండూరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో వానాకాలం పంటల సీజన్‌కు ముందస్తుగా రైతులకు అవసరమైన ముఖ్యమైన యాజమాన్య చర్యలపై శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డా. సి. సుధారాణి ప్రధాన శాస్త్రవేత్త సలహాలు సూచనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య మట్లాడుతు రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని తెలియజేశారు. రసాయనిక ఎరువులను తగ్గించాలని రైతులను కోరారు. ప్రధాన శాస్త్రవేత్త డా సి సుధారాణి మాట్లాడుతూ కంది లో మేలైన నూతన రకం తాండూర్ కంది 59 లాంటి రకాల్ని ఎంచుకోవాలని, వర్షాధార పంటల్లో అంతర పంటలను సాగు చేయాలనీ సూచించారు. డా. కె. పరిమళ, ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ,రసాయనాల అధిక వాడకంతో నేల



ఆరోగ్యం దెబ్బతింటుందని, అలాగే పురుగుల మందుల వలన మిత్ర పురుగులు వానపాములు వంటి జీవులు నశించిపోతున్నాయని తెలిపారు. పంట మార్పిడి విధానం ద్వారా మట్టికి సారం పెరగడం,తెగుళ్లు, పురుగుల జీవచక్రాలు విచ్ఛిన్నం కావడం వల్ల వాటి ప్రభావం తగ్గుతుందని వివరించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు సమయంలో రసీదులు తీసుకొని భద్రపరచు కోవడం వల్ల నష్టపరిహారం పొందే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. డా. కె. శేఖర్ మాట్లాడుతూ,భూసారాన్ని పరిరక్షించడం కోసం మట్టి పరీక్షలు చేసి ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వినియోగించాలన్నారు. చౌడు నెలల్లో జీలుగ విత్తనాలు వెదజల్లితే,పూత సమయంలో కలియదున్నడం ద్వారా మట్టికి సారం పెరుగుతుందని చెప్పారు. అలాగే,యూరియా అధికంగా వాడడం వలన పంటల్లో చీడపీడలు పెరిగి,ఖర్చు భారం పెరుగుతుందని తెలిపారు. పచ్చిరొట్ట పంటలు అయిన జనుము,జీలుగలు వెదజల్లిన తర్వాత వరి సాగులో నత్రజని ఎరువులను 25 శాతం తగ్గించాలని సూచించారు. అలాగే వరిలో నేరుగా వెదజల్లే పద్ధతులు తడి-పొడి పద్ధతుల వలన నీటి వినియోగం తగ్గి ఖర్చు,సమయం ఆదా అవుతాయని వివరించారు. మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం మాట్లాడుతూ,రైతులు విత్తనాలు రసాయనాలు కొనుగోలు చేసినపుడు వాణిజ్య దుకాణాల నుంచి పూర్తిస్థాయి రసీదులు తీసుకోవాలని,వాటిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే అమలు చేస్తున్న పథకాలు గురించి కూడా రైతులకు వివరించారు. రుద్రారం అభ్యుదయ రైతు ద్యావరి నారాయణ మాట్లాడుతూ ఎత్తు మడుల పై కంది సాగు చేపట్టాలని చిన్న తేలిక పాటి యంత్రాలని ఉపయోగించి విత్తనాల్ని వేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు వివిధ శాఖలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో ఎల్కతుర్తి మండలంలో 100 శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలి..

- హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

**జనసముద్రం న్యూస్ హన్మకొండ మే23:**

తెలంగాణ వ్యాప్తంగా అన్ని మండలాల్లో పీసీసీ పరిశీలకుల ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం సంస్థాగత నిర్మాణ సమావేశాలు జరుగుతున్నాయి మండల ,గ్రామ ,బ్లాక్,అనుబంధ సంఘాల అధ్యక్షులు ,మహిళా సంఘాల అధ్యక్షులు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది ఇప్పుడు గ్రామ స్థాయిలో పని చేస్తున్న



వారు మండల స్థాయికి ప్రమోషన్ వస్తుంది.. పని చేసిన వారికి అవకాశాలు వస్తాయి ఎల్కతుర్తి మండలంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి అన్ని ఎన్నికలు కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి నా ఎన్నికల కన్నా మీ ఎన్నికల కోసం ఎక్కువ కష్టపడతా..మీరు కష్టపడాలి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఇంటింటికి తీసుకోవాలి ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచుకున్నాం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్,సన్న బియ్యం పంపిణీ,సన్న వడ్ల కి 500 బోనస్,రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ ,60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ చేశాం, కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం,ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తా గ్రామాల్లో సీసీ రోడ్లు తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం హుస్నాబాద్ అంటే మరింత గౌరవాన్ని పెంచేలా చేస్తున్నాము సమావేశంలో పాల్గొన్న హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పీసీసీ పరిశీలకులు మక్సూన్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు..యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ, మండ, సుమన్ గౌడ్.

# కుందనపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లలో వివిధ సమస్యలు

**జన సముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా**

కీసర మండలం గ్రామము కుందనపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లలో వివిధ సమస్యలపై తేదీ12/5/2025 రోజున దరఖాస్తులు భూభారతి కింద చేసుకున్న వారందరి దరఖాస్తుల ప్రకారము వారి యొక్క పొలాల దగ్గరకు వెళ్లి ఆ యొక్క దరఖాస్తుదారుని యొక్క పొలంలో రెవెన్యూ అధికారులు ఫోటోలు దిగడం జరుగుతున్నది కానీ భూభారతి దరఖాస్తారులూ అందరూ రాజకీయ నాయకులు( జోక్యము లేకుండా ) మాటలు వినకుండా వాస్తవాలు తెలుసుకొని దరఖాస్తుదారులకు న్యాయం చేయగలరని కోరుచున్నారు



# రాష్ట్ర రోడ్లు భవనాల ,సినీగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి జన్మదిన వేడుకలు....




**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినీగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా ఈరోజు మినిస్టర్ నివాసంలో జన్మదిన వేడుకలలో పాల్గొని వారికి శాలువాగప్పి బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని మేము ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ మహమ్మద్ ఇలియాస్ కాకునూరి మహేందర్ గోదాప్రేమ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ జిమ్ ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

యాదాద్రి భువనగిరి జిల్లా లో బొమ్మలరామారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్నెస్ జిమ్ నీ ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ఈ సందర్భంగా ఫిట్నెస్ జిమ్ యాజమాన్యం ఎమ్మెల్యే గారికి శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా పెడదారిన పోకుండా ప్రతిరోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని శరీర దృఢత్వం కలిగి ఉండాలని రోజు వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.23) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

పలు వివాహది శుభాకార్యాలకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.వారితోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,మాజీ వార్డు సభ్యులు సుధాకర్,శేఖర్,నాయకులు రోడ్డ యాదగిరి,ఖయ్యూం,రమేష్,రాజు,సుధాకర్,పిట్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఆశయానికి మనోహర్ రెడ్డి ఆచరణ

- తాండూర్ ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి అధ్వర్యంలో మే 29 న తాండుర్ లో మెగా జాబ్ మేళా




**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే24)**

ప్రతి కుటుంబానికి ఉద్యోగం అన్న ఆశయంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారు.. సీఎం గారి ఆశయానికి అనుగుణంగా ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ,నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు మరో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. మే 29న తాండూరులోని వినాయక కన్వెన్షన్ సెంటర్‌లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళా తెలంగాణ రాష్ట్రా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఉంటుంది. ఈ మేళాలో 50కి పైగా ప్రైవేట్ సంస్థలు పాల్గొంటున్నాయి. దాదాపు 10 వేల ఖాళీల భర్తీకి ఈ సంస్థలు నోటిఫికేషన్ ఇచ్చాయి. పదో తరగతి నుంచి పీజీ వరకు అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువతను భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాముల్ని చేయాలన్నదే మా లక్ష్యం అంటూ వెల్లడించారు. ఇక ఈ జాబ్ మేళాలో మార్కెటింగ్,ఐటీ,బ్యాంకింగ్, నర్సింగ్,ఫార్మసీ,రియల్ ఎస్టేట్ వంటి విభిన్న రంగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉండగా,ఎంపిక కాలేకపోయిన వారికి 3 నెలల పాటు ఉచిత శిక్షణ,వసతి,భోజనం కలిపి మరింత నైపుణ్యం పెంపొందించే అవకాశాన్ని కూడా మనోహర్ రెడ్డి అందిస్తున్నారు. కాగా గతంలో విజయవంతంగా నిర్వహించిన జాబ్ మేళా ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగాలు సమకూర్చారు..

# ఒంటిమిట్ట మండల సర్పంచులు అవినీతికి పాల్పడలేదని నివేదిక ఇచ్చిన

- కడప డిఎల్ పిఓ పై చర్యలు తీసుకోండి..
- కల్లుగీత కార్మిక రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య డిమాండ్..



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 23:** ఒంటిమిట్ట మండలంలోని పలు పంచాయతీల్లో సర్పంచులు కోట్లది రూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడి నిధులు స్వాహా చేస్తే, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాలేదని కడప డి ఎల్ పి ఓ నివేదిక ఇవ్వడం హాస్యాస్పదం, తప్పుడు నివేదిక ఇచ్చిన అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ తరపున తాము డిమాండ్ చేస్తున్నట్లు కల్లుగీత కార్మిక శాఖ రాష్ట్ర మాజీ డైరెక్టర్ మండల సీనియర్ టిడిపి నాయకులు కొమర వెంకట నరసయ్య తెలిపారు. ఒంటిమిట్ట హరిత హొటల్ లో శుక్రవారం మండల టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామ పంచాయతీల సర్పంచులు అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయల నిధులను దుర్వినియోగం చేస్తే డి ఎల్ పి ఓ ఎల్లంటి అక్రమాలు జరగలేదని నివేదిక ఇవ్వడంతో ఆ నివేదికను పక్కనపెట్టి, జమ్మలమడుగు డి ఎల్ పి ఓ ను, విచారణ అధికారిగా కడప జిల్లా కలెక్టర్ నియమించడం హర్షినియమని వెంకటనరసయ్య అన్నారు. ఒక్క ఒంటిమిట్ట పంచాయతీలోని 30 లక్షల 15 ఫైనాన్స్ నిధులు అలాగే 13 లక్షల సాధారణ నిధులు దుర్వినియోగం అయినట్లు విచారణ అధికారులు తెలిపినప్పటికీ నివేదికను సక్రంగా రూపొందించక సర్పంచులను వెనుక వేసుకు వచ్చి తప్పుడు నివేదిక ఇవ్వడంతో డి ఎల్ పి ఓ,కి డిపిఓ రాజ్యలక్ష్మి చార్జి మెమో ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలో కొండ మాచుపల్లి, కొత్త మాధవరం, గంగ పేరూరు మండపం పల్లి, గొల్లపల్లి ఒంటిమిట్ట తదితర పంచాయతీల్లో కోట్లాది రూపాయల 15 ఫైనాన్స్ నిధులు సర్పంచులు దారి మళ్ళించారని, వీరికి డి ఎల్ పి ఓ మద్దతుగా మూడు నెలలపాటు నివేదిక ఇవ్వకుండా దొంగలకు సహాయపడి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై పంచాయతీరాజ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ కు, ఫిర్యాదు చేసి దోషులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తామన్నారు. శుక్రవారం చేపట్టిన ఒంటిమిట్ట మండలం టిడిపి నాయకుల డిమాండ్ ను పత్రికా విలేకరుల సమావేశంలో పేర్కొన్న అంశాలను సవివరంగా పంచాయతీ రాజు మంత్రికి నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య సీనియర్ నాయకులు పామూరు సుబ్రమణ్యం మామిళ్ల ఈశ్వరయ్య, బి వి రమణ, చింతరాజుపల్లి సర్పంచ్ ప్రతినిధి పుల్లారెడ్డి, మండపం పల్లి ఎంపీటీసీ భాష, మాజీ సర్పంచ్ నారాయణ, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి మోదుగుల నర్సింహులు, రాజంపేట అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ , చిన్న కొత్తపల్లి దేశం నాయకులు కట్ట సుబ్బరాయుడు, కృష్ణారెడ్డి చాలా బాద్ పంచాయతీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కృష్ణారెడ్డి, రాచపల్లి దేశం నాయకులు మౌలాలి, చౌడయ్య, కోన రాజు పల్లి దేశం నాయకుడు వెంకట సుబ్బారెడ్డి,ఒంటిమిట్ట పంచాయతీ నాయకులు మామిళ్ళ రామకృష్ణయ్య పసుపులేటి వెంకటరమణ సయ్యద్ చాంద్ భాషా, రామకృష్ణారెడ్డి నారాయణరెడ్డి, మాధవరం సోమా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కలియుగనాథుడి కమనీయ కళ్యాణంలో జూలకంటి..!



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 23.** మాచర్ల పట్టణం, 2వ వార్డులో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా సాగింది. ఈ కళ్యాణ వేడుకలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయ వెలుపల ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై దేవేరులతో ఆశీనులైన కలియుగనాథుడి కల్యాణ వేడుకలను తిలకించారు. అనంతరం గర్భాలయం కొలువుదీరిన స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..!



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 23.** మండల పరిధిలోని శ్యామరాజుపురం గ్రామంలో కొలువైన శ్రీ గంగమ్మ తల్లి వార్షిక తిరునాళ్ల మహోత్సవంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని.., అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చక బృందం, కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు అనంతరం వేద ఆశీర్వచనాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. తరువాత ఆలయ ప్రాంగణంలోని పొంగళ్ల షెడ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే.., ఆలయ అభివృద్ధికి కావలసిన మౌలిక వసతులను గ్రామ పెద్దలంతో గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిరిగిరిపాడులో క్రీడా స్ఫూర్తి వెల్లివిరిసింది..!

- క్రీడా ఆశయంతో యువత ముందకెళ్లాలి..!
- బహుమతుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి..!




**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 23.** మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామి వారి తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా పురుషులు, మహిళల వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్స్ గురువారం పొద్దుపోయే వరకు హోరాహోరిగా సాగింది. ఈ పోటీలో గెలిచిన విజేతలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదిగా బహుమతుల ప్రధానం జరిగింది. ఫైనల్ విజేతలు గా నిలిచిన ఎస్ఆర్ఎం పురుషుల జట్టుకు రూ. లక్ష నగదు, మెడల్స్,ట్రోఫీని అందజేశారు. అలానే మహిళా విభాగంగా విజేతగా నిలిచిన ఎస్ఆర్ఎం మహిళా జట్టులకు రూ. 75 వేల నగదు, మెడల్స్ ట్రోఫీని అందజేశారు. రన్నర్ గా నిలిచిన ఐవోబీ పురుష జట్టు, సదరన్ రైల్వే మహిళా జట్లకు ఎమ్మెల్యే జూలకంటి బహుమతులను అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పల్నాడు ప్రాంతంలో క్రీడా విలసిల్లాలంటే ..యువతలో క్రీడా ఆశయం పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా నాలుగు రోజులు పాటు జాతీయ స్థాయిలో ఎంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లతో టోర్నమెంట్ నిర్వహించిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం మద్దిలపాలెం కమిటీ కి మైక్ వితరణ



**జనసముద్రం న్యూస్, మద్దెల పాలెం,విశాఖపట్నం,మే23**
కార్మిక, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీకి కార్మిక నాయకుడు, ప్రజాకళాకారుడు దండు నాగేశ్వరావు 4000 రూపాయలు విలువ కలిగిన హ్యాండ్ మైక్ కొని పార్టీ జోన్ కార్యదర్శి వి కృష్ణా రావు కి అందజేశారు. నాగేశ్వరావు ప్రజా పోరాటాలకు ఎంతో సహకారం అందించడం లోనూ, ప్రజలకు సేవ చేయడంలో కూడా ముందుంటరాని కృష్ణా రావు తెలిపారు. నాగేశ్వరావు కి సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేసారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బంగాళాఖాతంలో పడడం ఖాయం.. జగన్మోహన్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం..

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 23:** వేల కోట్ల రూపాయల మద్యం స్కాంలో వైయస్సార్ పార్టీ ప్రముఖ నాయకులందరూ ఆధారాలతో సహా చిక్కిపోయారని ఆ పార్టీ నేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో మారు జైలుకెళ్లడం ఖాయమని కల్లుగీత కార్మిక శాఖ రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య ఆరోపించారు. శుక్రవారం ఒంటిమిట్ట హరిత హొటల్ లో మండల టిడిపి సీనియర్ నాయకుల తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లిక్కర్ స్కామ్ లో 98 వేల కోట్ల రూపాయలు డిజిటల్ లావాదేవీలు కాకుండా జరిగాయని, మద్యం సరఫరా దారుల నుండి సుమారు మూడు వేల రూపాయలు కమిషన్ కింద జగన్ బినామీలు, ఒక పగడ్బందీ వ్యూహంతో అక్రమంగా రాబట్టారని , ఇందులో రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి ముద్దాయిగా నమోదు కావడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి బినామీలైన వారు జరిగిన దోపిడీని సీట్ అధికారులకు తెలిపారని అన్నారు. మిధున్ రెడ్డి ,కృష్ణమోహన్ రెడ్డి, రాజు కసిరెడ్డి, ధనుంజయ రెడ్డి, తదితరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను కోర్టులు కొట్టివేశాయని, వేల కోట్ల స్కాం జరిగిందనేందుకు ప్రాథమిక సాక్షాధారాలుఉన్నాయి అంటూ సాక్షాత్తు అభిప్రాయపడటం జరిగిందని కనుక జగన్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయమని వెంకటనరసయ్య అన్నారు. లిక్కర్ స్కాంలో ఉన్న ప్రతి ఒక్కరూ నిర్దోషిలంటూ మాజీ ముఖ్యమంత్రి పేర్కొనడం అతని అవినీతి అరాచక విధానానికి ఒక ప్రత్యక్ష సాక్ష్యం అని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ వైయస్సార్ పార్టీని బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారని రేపటి ఎన్నికల్లో 11 సీట్లు కాదు కదా కనీసం ఒక సీటు కూడా వచ్చే పరిస్థితి ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య , మంటపంపల్లి ఎంపిటిసి భాష మండల సీనియర్ నాయకులు పామూరు సుబ్రహ్మణ్యం మామిళ్ళ ఈశ్వరయ్య, మోదుగులు నరసింహులు చింత రాజు పల్లి సర్పంచ్ ప్రతినిధి పుల్లారెడ్డి(నరసింహ), మాజీ సర్పంచ్ నారాయణ ,వెంకట సుబ్బారెడ్డి గంగ పే రూ రు నాయకులు కట్ట సుబ్బరాయుడు కృష్ణారెడ్డి మాధవరం కొండమసపల్లి నాయకులు బివి రమణ మునగపాటి రమణ కందుల కన్నా, సోమ నారాయణ, ఒంటిమిట్ట దేశం నాయకులు పసుపులేటి మల్లికార్జున మామిళ్ల రామకృష్ణయ్య ,రేవిళ్ల బాలమున్నయ్య, సయ్యద్ చాంద్ బాషా, రామకృష్ణారెడ్డి నారాయణరెడ్డి, మలకాటుపల్లి శ్రీనివాస్ రెడ్డి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు జయప్రదానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపు





**రామాపురం జనసముద్రం న్యూస్ మే 23**
ఈనెల 27 ,28 ,29 తేదీలలో కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని తెదేపా శ్రేణులు జయప్రదం చేయాలని రవాణా, యువజన ,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గువ్వలచెరువులో మహానాడుకు చిత్తూరు అన్నమయ్య తిరుపతి జిల్లాల నుంచి వెళ్లే నాయకులు కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాహనాల పార్కింగ్, భోజనశాల స్థలాన్ని పరిశీలించి పనులు ప్రారంభించారు .వాహనాలకు 30 ఎకరాలలో విశాలమైన పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఆజాం భాషా ,ఆంజనేయులు రెడ్డి, పట్టాభిరామిరెడ్డి ,మదన్, హరి ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ కార్మికుల సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలి

- వామపక్షపార్టీలు, అఖిలపక్ష కార్మిక సంఘాల జెఎసి జిల్లా కలెక్టర్ వినతి



**జనసముద్రం న్యూస్, మహారాణి పేట,విశాఖపట్నం,మే23**
విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల అక్రమ తొలగింపు చర్యలు ఆపాలని గత 4 రోజులు కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మె నివారణ చర్యలు చేపట్టి ప్లాంట్ ఉత్పత్తికి ఆటంకాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం, సిపిఐ, ఎస్‌యుసిఐసి, ప్రజాపోరు పార్టీలతో పాటు కార్మిక, ప్రజాసంఘాలు సంయుక్తంగా విశాఖ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసాయి. ఈ సందర్బంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహ్మాన్‌లు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలంటే మరో 6వేల మంది కార్మికులు అవసరం పడుతుందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం అన్యాయంగా ఇప్పటికే 1700 మందిని తొలగించగా మరో 2500 మంది కార్మికులను తొలగించడానికి పూనుకోవడంతో ఈ నెల 20 నుండి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారని తెలిపారు. మరో 1200 మంది పర్మినెంట్ కార్మికులను వి.ఆర్.ఎస్ పేరుతో తొలగించారు. కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయకుండా రాష్ట్ర పోలీసులను డిపార్టుమెంట్లలో పోలీసులను నియమించి కార్మికులపైన, నాయకులను నిర్బంధించడం, సమ్మెలో ఉంటే తొలగిస్తామని బెదిరింపులకు దిగటం, పాసులు రెన్యువల్ చేయకుండా నిలుపుదల చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. స్టీల్‌ప్లాంట్ పోరాటాల ద్వారా ఏర్పడిన విషయాన్ని గుర్తుచేసారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను, ప్లాంట్ రక్షణకు నిలబడాల్సి పోయి కార్మికులపై నిర్బంధం ప్రయోగించడం సరికాదన్నారు. సమ్మె ఇలాగే కొనసాగినట్లు అయితే ప్లాంట్ ఉత్పత్తికి విఘాతం కలిగి నష్టాలకు దారితీస్తుందన్నారు. తక్షణమే నివారణకు చర్యలు తీసుకోవడానికి యాజమాన్యం, కార్మిక సంఘాలతో కలిసి జాయింట్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు తెలిపిన విషయాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపోరు జిల్లా కార్యదర్శి ఎస్.దేవా, ఎస్‌యుసిఐ (కమ్యూనిస్టు) రాష్ట్ర కార్యదర్శి ఎస్.గోవిందరాజులు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, 78వవార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి, కె.ఎం.కుమార్ మంగళం, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మథరావు, నాగభూణం, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.కృష్ణారావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.,

# ఆది వాసి దిక్షకూ పెరుగు తున్న ఆదరణ

● అల్లూరి జిల్లా, రంపచోడవరం, చింతూరు డివిజన్ లో

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 23**

ఆదివాసి పోరాటాలకు రాజకీయలు అడ్డు కాదు మా హక్కులు సాధనకు మేము సైతం ప్రజాప్రతినిధులు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం రిలే నిరాహార దీక్ష ను ఈరోజు చింతూరు ఎంపీపీ సవలం అమల, చట్టి గ్రామానికి చెందిన పీ సా కమిటీ కార్యదర్శి పొడియం రామకృష్ణ (రాంబాబు) ఈరోజు దీక్ష ప్రాంగణంలో ముందుగా కొమరం భీమ్, బిర్సం ముండా ఫోటోలకు పూరదండలు వేసి అలాగే దీక్షలో పాల్గొన్న యువతీ యువకులకు పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు. దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ ఆదివాసి పోరాటాలకు రాజకీయ పార్టీలు అడ్డు కాకూడదు అని తెలియజేస్తూ ఇటువంటి పోరాటాల్లో



యువతి యువకులు భారీగా పాల్గొని భవిష్యత్తు తరాలకి ఉద్యమ స్ఫూర్తిని నింపుతూ మన హక్కుల సాధనకై అందరూ ఐక్యతతో ముందుకు రావాలని తెలియజేశారు. అలాగే మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ఆదివాసి టీచర్స్ పోస్టులు మినహాయించి 100% ఉద్యోగాలను ఆదివాసి నిరుద్యోగులతో తోనే భర్తీ చేయాలి అలాగే ప్రత్యేక డిఎస్సి ని కూడా విడుదల చేయాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసుల సాక్షిగా ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయాల అని డిమాండ్ చేస్తూ 28 శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఐటీడీఏ ల ద్వారా ట్రైకర్ రుణాలు నిరుద్యోగ యువతీ, యువకులకు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని మొదలైన సమస్యల పరిష్కార కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ పిలుపుమేరకు చట్టి గ్రామ యువతి, యువకులు, రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. కార్యక్రమంలో చింతూరు ఎంపీపీ సవలం. అమల, ఏడుగురాళ్లపల్లి సర్పంచ్ సత్తిబాబు, ఏసి కోడేరు సర్పంచ్ అగరం. సుబ్బలక్ష్మి, ముకునూరు సర్పంచ్ బి.సత్యకుమారి, గంగన్న మెట్ట సర్పంచ్ వేక. ప్రసాద్, తుమ్మల సర్పంచ్ కొవ్వసి. రామారావు, పేగ ఎంపిటిసి సున్నం. నాగరాజు, జేఏసీ చింతూరు మండల కార్యదర్శి కాకా. సీతారామయ్య. తుర్రం. అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి జికివీధి మండలాల్లో పర్యటించిన జనసేన పార్టీ ఆరుకు పార్లమెంట్ మరియు పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి వంపూరి గంగులయ్య

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 23**

అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లోతుగెడ్డ పంచాయతీలో, పలు సమస్యలపై జనసేన పార్టీ ఆరుకు పార్లమెంట్ మరియు పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి వంపూరి గంగులయ్య ను మండల ఉపాధ్యక్షుడు వంతల రాజారావు పలు గ్రామాలసమస్యల పరిస్కారం కొరకు ఆహ్వానించారు, జనసేన పార్టీ ఆరుకు పార్లమెంట్ మరియు పాడేరు నియోజకవర్గం ఇన్చార్జీ గంగులయ్య జికెవీధి మండలం చింతలపాడు గ్రామానికి జనసేన పార్టీ మీటింగ్ సమావేశానికి హాజరయ్యారు, అక్కడ వివిధ పార్టీల నుండి జనసేన పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు, మీటింగ్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు, మండల ఉపాధ్యక్షులు వంతల రాజారావు ఆహ్వానం మేరకు లింగాల గుడిలో ఒక శు భకార్యానికి హాజరయ్యారు, అక్కడ కుందూరు వెంకట్రావు కుమార్తె అనుష ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు, అక్కడి నుంచి రామారావు పాలెం





గ్రామానికి చేరుకుని ప్రజల గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు, గ్రామస్తులు నుండి గ్రామ సమస్యలపై వినత పత్రం పుచ్చుకున్నారు, మరియు మేడూరు గ్రామానికి కూడా వెళ్లి అక్కడ గ్రామస్తులతో మాట్లాడి ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయా లేదని అడిగి తెలుసుకున్నారు ఏ ఒక్కరికి అర్హత ఉండి కూడా ప్రభుత్వ పథకాలు అందకపోతే జనసేన పార్టీ కార్యకర్తలకు తెలియపరచి వారి యొక్క సహాయంతో అధికారుల వద్దకు వెళ్లి మీ పనులు చేయించుకోవాలని కోరారు, అందుకు నా వంతు సహకారం ఉంటుందని గంగులయ్య అన్నారు,ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అల్లూరి జిల్లా పై ప్రత్యేక దృష్టి ఉంచారని మన ఏజెన్సీ ప్రాంతం డోలు మోత కష్టాలు పోవాలని మన గిరిజన ప్రజలందరూ అభివృద్ధి పొందాలని ఆయన ఆకాంక్షిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు , జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు వంతల,రాజారావు పాల్గొన్నారు.

## చిన్నమండెంలో నిర్వహించే మహా భారత కార్యక్రమానికి 1,16,000 విరాళం

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం జన సముద్రం న్యూస్ మే 22:-**



చిన్నమండెం మండలంలో నిర్వహించే మహాభారతం సందర్భంగా లక్ష 16 వేల రూపాయలు విరాళం ఇవ్వనున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మహాభారతం నిర్వహకులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... మహాభారతానికి జిల్లా, రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరు అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాటు చేయాలని మహాభారతం నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

**లకిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ మే 23:-**





రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలం, కుర్నూతల గ్రామంలోని శ్రీనివాస యాదవ్ మనవడు, శ్రీమతి గౌతమి, శ్రీకాంత్ ల కుమారుని జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు యనమల మదన్మోహన్,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పోలు వారి మహా అన్న సంతర్పణం

● చిన్న పోలు .శివారెడ్డి 6 వర్ధంతి సందర్భంగా

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మే 23**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆంధ్రప్రదేశ్ రైల్వే కోడూరు మండలం దాదివారిపల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు చిన్నపోలు శివారెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని శ్రీమతి శ్రీ



చిన్నపోలు శంకరమ్మ మరియు వారి కుమారుడు ప్రముఖ వ్యాపారవేత్త పారిశ్రామిక వ్యాపారవేత్త కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి మరియు వారి కోడలు వీణ, వారి మనవరాలు సంకీర్తి మరియు మనవడు స్వాహాన్ రెడ్డి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు మహా అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకుంటున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేకమైన నివాళులు కీర్తిశేషులు చిన్న ఫోన్ శివారెడ్డి వారికి తెలిపారు చిన్న పోలు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

## లక్కిరెడ్డి పల్లె మండల అధికారులతో కలెక్టర్ ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 23**

లక్కిరెడ్డిపల్లి మండలం ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాల ప్రగతి పై మండల అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఎంపీడీవోకు ఉపాధి హామీ పథకం కింద అమలవుతున్న పనుల శ్రామికులకు సరైన సమయంలో డబ్బులు చెల్లించాలని తెలియజేశాడు తాసిల్దార్ కు రెవెన్యూ సమస్యల పైన వచ్చిన రైతులకు తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సూచించాడు ఇల్లు లేనటువంటి పేదలకు ఇల్లు



మంజూరు చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ వాళ్లకు తెలియజేశాడు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆర్టికల్చర్ అధికారులకు పంటలకు ఎరువులు రైతులకు సరైన కాలంలో అందించాలని సూచించారు



ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శివయ్య, డీఎస్ఓ రఘురాం, ఇంచార్జ్ ఎంపీడీవో ఉషారాణి, తాసిల్దార్ శ్రీనివాసులు, వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 25న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 23:**

ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యాబుద్ధులు నేర్పి, తమ ఉన్నతికి కృషిచేసిన ఉపాధ్యాయులను సన్మానించడం, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించి పాఠశాలకు సహకారం అందించనున్నట్లు తెలిపారు. సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈ సమావేశంలో మిత్రులందరికీ కలిసి చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పూర్వ విద్యార్థులందరికీ సమాచారం అందించామని.. 1993-94లో ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమానికి హాజరు కావాలను కోరారు.ర

## ఏ టి ఎస్ టెస్టింగ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 23:**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం రాయచోటి పట్టణంలోని వరిగ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఏ టి ఎస్ టెస్టింగ్ స్టేషను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ఆటోమోటెడ్ టెస్టింగ్ స్టేషన్ ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు.ఈ సందర్భంగా ఏ టి ఎస్ టెస్టింగ్ స్టేషన్ నిర్వాహకులు మంత్రివర్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు



**జనసముద్రంన్యూస్, మే 23, దుర్గి**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండల పరిధిలోని శ్యామరాజుపురం గ్రామంలో కొలువైన శ్రీ నాగజ్యోతి గంగా భవాని తల్లి వార్షిక తిరునాళ్ల మహోత్సవంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని.., అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చక బృందం, కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు అనంతరం, వేద ఆశీర్వచనాలతో ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. తరువాత ఆలయ ప్రాంగణంలోని పొంగళ్ల షెడ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే.., ఆలయ అభివృద్ధికి కావలసిన మౌలిక వసతులను, గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మాజీ మార్కెట్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మరియు దుర్గి మండలం నాయకులు ఎంపీపీ. ఏచూరి సునీత సాయి శంకర్, లింగా రమేష్, మంగులూరి నారాయణ, ప్రసాద్, తిక్క కొండలు, బొట్టు కోటేశ్వరరావు పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్





● రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 23:-**

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.

# టీడీపీ అధిష్టానం సుగవాసి కుటుంబంతో మరో ఎత్తుగడ

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 24**

రాయలసీమ లో బలిజల్లో ఉన్న అసంతృప్తి చల్లార్చే ఎత్తుగడకు ప్లాన్

ముఖ్యంగాసుగవాసిపాలకొండ్రాయుడుకుటుంబానికి జరుగుతున్న అన్యాయం రగిలిపోతున్న టీడీపీ కార్యకర్తలు, సుగవాసి అనుచరులు, ఫాలోవర్లు

అధిష్టాన డబుల్ గేమ్ తో విసుగి చెంది రాజంపేట కు దూరం జరిగిన సుగవాసి బాలసుబ్రమణ్యం

ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసన సభ్యులు శ్రీ సుగవాసి పాలకొండ్రాయుడు గారి అంతిమ చూపుకోసం రాయలసీమ వ్యాప్తంగా పోటెత్తిన నాయకులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు.

పార్టీ లకు అతీతంగా కదిలివచ్చి సుగవాసి సోదరుల ను పరామర్శించిన ఎమ్మెల్యే లు, మాజీ ఎమ్మెల్యే లు, నియోజకవర్గ ఇంచార్జిలు, వివిధ పార్టీ ల స్థానిక ప్రజా ప్రతినిధులు..

అధిష్టానంవైఖరితో రాజంపేట పార్టీ కార్యక్రమాలకు సుగవాసి సుబ్రహ్మణ్యం దూరం గా ఉండటం తో



నిన్న జరిగిన మినీ మహానాడు లో తాత్కాలిక ఇంచార్జి గా జగన్ రాజు ను ప్రకటించిన పార్టీ పరిశీలకుడు దుర్గా ప్రసాద్.

నేడో, రేపో సుగవాసి సోదరులను ఒప్పించి... కీలక నాయకుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు కు పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్ప జెప్పే అవకాశం ఉన్నట్టు రాజకీయ ఉహాగాణాలు జోరు అందుకున్నాయి.

మరోపక్క ఎమ్మెల్సీ ఇచ్చి, జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇస్తే 40 యేండ్ల పాటు టీడీపీ కీ సుగవాసి చేసిన సేవలకు గుర్తింపు ఇచ్చినట్టు అవుతుందని అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా టీడీపీ అభిమానులు కోరుకుంటున్నారు.

మొన్నటి ఎన్నికల్లో మొదట ప్రకటించినట్టు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గా సుగవాసి సుబ్రహ్మణ్యం పోటీ చేసి ఉంటే కచ్చితంగా టీడీపీ ఎంపీ గా గెలిచే వారన్నది జగమెరిగిన సత్యం..

అధిష్టాన నిర్ణయం తో సుగవాసి కుటుంబం నిందలు భరిస్తోందని సుగవాసి అభిమానులు భావిస్తున్నారు.

పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి సుగవాసి ప్రసాద్ బాబు ఒప్పుకుంటారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.

# తెరపైకి కోవిడ్-19

**- యుద్ధ వైఫల్యాల దృష్టి మరల్చటానికా**
**- లేదా నిజమా..!**


**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 24.**

కోవిడ్-19 కేసుల సంఖ్యలో స్వల్ప పెరుగుదల కనిపిస్తున్నప్పటికీ, ఇది గతంలోని తీవ్రమైన వేవ్‌ల స్థాయికి చేరలేదని అధికారిక నివేదికలు సూచిస్తున్నాయి. అయితే, కొందరు విశ్లేషకులు ఈ పరిస్థితిని పాకిస్తాన్‌తో సరిహద్దు వివాదాలలో వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. భారతదేశంలో కోవిడ్-19 పరిస్థితిని ప్రపంచ దేశాలతో పోల్చి, గణాంకాలతో సహా వాస్తవాలను విశ్లేషన తెలుసుకుందాం..

**భారతదేశంలో కోవిడ్-19 ప్రస్తుత స్థితి**

కేంద్ర ఆరోగ్య శాఖ డేటా ప్రకారం, 2025 మే 17 నాటికి భారతదేశంలో మొత్తం 45,041,748 కోవిడ్ కేసులు నమోదయ్యాయి, 533,623 మరణాలతో. ప్రస్తుతం, దేశంలో 257 యాక్టివ్ కేసులు ఉన్నాయని, అయితే ఇవి స్వల్ప లక్షణాలతో ఉన్నాయని సామాజిక మాధ్యమాల ద్వారా సూచిస్తున్నాయి. ముంబైలో ఇటీవల ఇద్దరు వ్యక్తులు (59 ఏళ్ల మహిళ క్యాన్సర్‌తో, 14 ఏళ్ల బాలుడు కిడ్నీ సమస్యలతో) కోవిడ్‌తో మరణించినప్పటికీ, ఈ మరణాలు ఇతర ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉన్నాయి.2021లో రెండవ వేవ్ సమయంలో రోజుకు 4,00,000 కేసులు నమోదవగా, ప్రస్తుత పెరుగుదల ఆ స్థాయిలో లేదు. కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలలో కేసులు కొంత పెరిగినప్పటికీ, ఆసుపత్రుల్లో ఒత్తిడి గణనీయంగా తక్కువగా ఉంది.

**ప్రపంచ దేశాలతో పోలిక**



ప్రపంచ ఆరోగ్య సంస్థ డేటా ఆధారంగా, భారతదేశంలో కోవిడ్-19 కేసులు యునైటెడ్ స్టేట్స్ (103 మిలియన్ కేసులు, 1.1 మిలియన్ మరణాలు) తర్వాత రెండవ స్థానంలో ఉన్నాయి. అయితే, జనాభా నిష్పత్తి ఆధారంగా (1.4 బిలియన్లు), భారతదేశంలో కేసులు మరియు మరణాల రేటు ఇతర దేశాలతో పోలిస్తే తక్కువగా ఉంది.

ఉదాహరణకు యునైటెడ్ స్టేట్స్ లో 103 మిలియన్ కేసులు, 1.1 మిలియన్ మరణాలు (జనాభా: 331 మిలియన్లు, మరణ రేటు: ది1.07%).బ్రెజిల్ లో 37 మిలియన్ కేసులు, 686,000 మరణాలు (జనాభా: 213 మిలియన్లు, మరణ రేటు: ది1.85%).పాకిస్తాన్ లో 1.58 మిలియన్ కేసులు, 30,655 మరణాలు (జనాభా: 235 మిలియన్లు, మరణ రేటు: ది1.94%).భారతదేశంలో 45 మిలియన్ కేసులు, 533,623 మరణాలు (జనాభా: 1.4 బిలియన్లు, మరణ రేటు: ది1.18%).

ఈ గణాంకాలు చూస్తే, భారతదేశంలో కోవిడ్-19 మరణ రేటు యుఎస్, బ్రెజిల్, పాకిస్తాన్‌లతో పోలిస్తే తక్కువగా ఉంది, అయితే జనాభా ఎక్కువ కావడంతో మొత్తం కేసుల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. 2025లో, హాంకాంగ్, సింగపూర్, చైనా వంటి దేశాలలో కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని సోషల్ మీడియా సూచిస్తున్నాయి, అయితే భారతదేశంలో పరిస్థితి స్థిరంగా ఉంది.

**యుద్ధ వైఫల్యాల ఆరోపణలు**

కోవిడ్-19 పరిస్థితిని ఉపయోగించి, పాకిస్తాన్‌తో సరిహద్దు వివాదాలలో ఇటీవల పాకిస్తానీ ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం జరిపిన దాడి నేపథ్యం, అమెరికా అధ్యక్షుడు ట్రంపు జోక్యంతో సడన్ గా యుద్ధం ఆపేయటం వంటి పరిణామాలు దేశవ్యాప్తంగా మోదీ పై అసహనాన్ని తెలియజేసింది. 2020లో గల్వాన్ ఘర్షణలో 1000 చ.కి.మీ. భూభాగం కోల్పోవడం వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని విశ్లేషకుల అభిప్రాయం ఉంది.

2021 లో రెండవ వేవ్ సమయంలో, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ర్యాలీలు, కుంభమేళా వంటి సూపర్-స్ప్రెడర్ ఈవెంట్‌లు కోవిడ్ వ్యాప్తికి దోహదపడ్డాయని నివేదికలు ఉన్నాయి. ఈ సమయంలో ఆక్సిజన్, వెంటిలేటర్ల కొరత, వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో ఆలస్యం వంటి సమస్యలు సంక్షోభాన్ని తీవ్రతరం చేశాయి.

భారతదేశంలో కోవిడ్-19 కేసులు ప్రస్తుతం నియంత్రణలో ఉన్నప్పటికీ, గతంలోని రెండవ వేవ్ సమయంలో సంక్షోభ నిర్వహణలో లోపాలు స్పష్టంగా కనిపించాయి. రాజకీయంగా సరిహద్దు వివాదాలలో వైఫల్యాల నుండి దృష్టి మరల్చడానికి కోవిడ్-19ని ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, 2021లో ఎన్నికల ర్యాలీలు, కుంభమేళా వంటి ఈవెంట్‌లు కోవిడ్ వ్యాప్తికి దోహదపడ్డాయని డేటా సూచిస్తుంది. ప్రస్తుత గణాంకాలు భారతదేశంలో కోవిడ్-19 పరిస్థితి గత వేవ్‌లతో పోలిస్తే తక్కువ తీవ్రంగా ఉందని సూచిస్తున్నాయి. సరిహద్దు వైఫల్యాల నుండి దృష్టి మరల్చడానికి కోవిడ్‌ను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు రాజకీయ చర్చలో భాగంగా ఉన్నాయి..

# కడపలో అత్యంత ఘనంగా మహానాడు

**- అన్ని వసతులతో పకడ్బందీగా మహానాడు ఏర్పాట్లు**
**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**కడప, జనసముద్రం న్యూస్ మే 24:**

కడప పట్టణంలో మొట్టమొదటిసారిగా జరిగే 2025 మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కడప పట్టణం, చింతకొమ్మదిన్నె మండలం, పబ్బాపురం సమీపంలో నిర్వహించే మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను సహచర మంత్రులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....

కడప పట్టణంలో మొట్టమొదటిసారిగా ఈనెల 27, 28, 29 తేదీలలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.



గతంలో ఎన్నడూ లేని విధంగా మరింత ఘనంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు టిడిపి కుటుంబ సభ్యులు హాజరు కావడం జరుగుతుందని ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకొని భోజన వసతులు వాహన పార్కింగ్ తదితర వసతులన్నీ మరింత పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందన్నారు. కోటి పైచిలుకు సభ్యత్వాలు గల తెలుగుదేశం పార్టీ కేడర్ మరింత పెంచేందుకు తమ వంతు ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందన్నారు.



ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా మునిసిపల్, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల సమన్వయంతో ప్రత్యేక మంచినీటి వసతులు ఏర్పాటు చేయాలని వారికి సూచించడం జరిగిందన్నారు.

రాయచోటి ప్రాంతం నుంచి వచ్చే టిడిపి నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు గువ్వల చెరువు సమీపంలో భోజన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మహానాడులో ఏర్పాటు చేసే జర్మన్ హాంగర్స్ గ్యాలరీలు, విఐపి ల గ్యాలరీలను పర్యవేక్షించారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కారం చేయాలి : ఏ ఐ టి యుసి ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్

**జనసముద్రంన్యూస్, మే 24,**
**పల్నాడు జిల్లా, నర్సరావుపేట:**

ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలి. ఈసందర్భంగా కాసా రాంబాబు మాట్లాడుతూ

విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో గత 7 సంవత్సరాలుగా ప్రజలకు పంచాయితీ పరిధిలో ఆరోగ్య సేవలను అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు ఆర్ధికంగా,అర్ధికేతర సమస్యల పరిష్కారం,రావలసిన బెనిఫిట్స్ కోసం నర్సరావుపేట పట్టణంలోని గాంధీ పార్కు వద్ద చేపట్టినట్టిన దీక్షలు 24వ రోజుకు చేరడం అయింది. వారి డిమాండ్స్ అయిన...



6 సంవత్సరములు ప్రతి చేసుకున్న సిహెచ్ఓ లను రెగ్యులర్ చేయడం, ఎన్ హెచ్ ఎం 23% హైక్ అమలుచేయడం,ఇంక్రిమెంట్‌పాలసీప్రారంభించడం, ఈపీఎఫ్ఓ బెనిఫిట్ ను పునరుద్ధరించడం, ఎక్స్ గ్రేషియా పాలసీ అమలు చేయడం, నిర్దిష్టమయిన జాబ్ చార్ట్ అమలు చేయడం మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెలు మరింత ఉధృతంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడతాం అని ఏపీ ఎంసిఏ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అదే విధంగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు . పోరాటం కొనసాగిస్తారని వారన్నారు.


జిల్లా నాయకులు సాగర్,రాము,అనుపమ,మస్తాన్. శివ, కోటి, కమల, మధు, భాగ్య, విక్రమ్,ఆసిఫ్, శ్రీనివాసరావు, వీరనారాయణ అశోక్, గాంధీ స్మారక సమితి వ్యవస్థాపకులు ఈదర గోపీచంద్, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, చక్రవాకం సత్యనారాయణ రాజు, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవస్థానంలో విఐపి లకు మాత్రమే కార్లు అనుమతిస్తున్నారు

## సామాన్య భక్త జనాలు కార్లు బయట నిలిపివేయడంతో వృద్ధులకు ఇబ్బంది కలుగుతుంది

**జనసంద్రం న్యూస్( నంద్యాల జిల్లా)2025-5-23)**

శ్రీశైలం మల్లికార్జున స్వామి అమ్మవారి దేవస్థానంలో లోపల పార్కింగ్ ఉన్నప్పటికీ సామాన్య భక్త జనాలకి కార్లు లోపలికి అనుమతించకుండా ఇబ్బంది పెడుతున్నారు ఫోటో కాల్స్ కి విఐపి లకు మాత్రమే లోపలికి అనుమతిస్తూ సామాన్య భక్త జనాలకి ఇబ్బంది కలిగిస్తున్నారు విఐపి లకు ఫోటో కలుసుకు మాత్రమే లోపలికి అనుమతిస్తూ ఉన్నారు సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగుతుంది ముఖ్యంగా వృద్ధులకు ఎండలకి నడవలేక ఇబ్బంది పడుతున్నారు



# మంత్రి కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రామాంజనేయులు గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.23)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్.

# శాసన సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశానుసారం

**జనసముద్రం న్యూస్ ,మే 23**

రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధి దారులకు ఎలాంటి పక్షపాతం లేకుండా మరియు ఎటువంటి షరతులు లేకుండాలబ్ధిదారులనుఎంపిక చేయాలని జి.హెచ్.ఎం.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ( P O ) గారికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత యాదవ్,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,వెంకన్న,హన్మంత్ రావు,రాము యాదవ్, భాగ్యానంద్,మధుసూదన్ రెడ్డి,సతీష్, జనార్ధన్, బంటి,కాటం రాజు,రాజశేఖర్ రెడ్డి,నర్సింగ్,బాబు రావు, నవీన్,కోటేశ్వర్,సురేష్,కృష్ణ గౌడ్, బాలకృష్ణ, ఉమేష్,



నర్సింగ్,అరుణ్ మరియు లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టయోటా షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



**జనసముద్రంన్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**

కొత్తగూడెం పట్టణంలోని జాతీయ రహదారిలో రాయల్ ఫర్నిచర్ షోరూమ్ ప్రక్కన విద్యానగర్ నందు నూతన కాకతీయ టయోటా కార్ షోరూమ్ ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టయోటా కంపెనీ వారు నూతన టెక్నాలజీతో రకరకాల కార్లు తయారుచేసి కొత్తగూడెం పాల్వంచ పట్టణ ప్రజలకు ఈ నూతన షోరూమ్ ద్వారా పేద మధ్య తరగతి వారికి అది తక్కువ ధరలకు అందించాలని దృక్పథంతో జిల్లా కేంద్రంలో షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రజలు వారికి నచ్చిన కార్లను కొనుగోలు చేసి టెక్నాలజీకి అనుకూలంగాకార్లను వినియోగించుకోవాలని తెలియజేశారు.

ఏ కారునైనా వివిధ ఫైనాన్స్ సంస్థల ద్వారా ఈఎంఐ పద్ధతిలో కొనుగోలు చేసుకోవచ్చును మరియు తక్షణమే ఎక్స్చేంజ్ సౌకర్యం కూడా కలదు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది కస్టమర్లు వివిధ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు మరియు కొత్తగూడెం పట్టణ ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# అంగరంగ వైభవంగా ముగిసిన శ్రీ శ్రీ శ్రీ చిన్న కొర్రాజులు స్వామి జాతర మహోత్సవం

**జనసముద్రంన్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**

అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామంలో ఆదివాసుల ఆరాధ్య ధైవం, ఆదివాసి గిరిజన నాయకపోడు తెగ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతర మహోత్సవం శ్రీ శ్రీ శ్రీ చిన్న కొర్రాజుల స్వామి జాతర మొహత్సవం శుక్రవారంతో ముగిసింది. ఐదు రోజుల పాటు నిర్వహించే జాతరలో భక్తిశ్రద్ధలతో ఆదివాసిలతో పాటు ఇతరులు కూడా మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ప్రారంభం అయినా జాతర మహోత్సవం శుక్రవారంతో ముగిసింది. ఆదివారం గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలో ప్రతి ఇంటిలోనికి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని సోమవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆలయంలోకి చిన్న కొర్రాజులు స్వామి వారు ప్రవేశించారు. తర్వాత ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్వామివారికి సేవా కార్యక్రమం జరిగింది. ప్రత్యేక ఆకర్షణగా మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, గణాచారుల నృత్యాలు నిలిచాయి. చంద్రపట్నం, సూర్య పట్నం, కొల బియ్యం కార్యక్రమం



సరువులు కార్యక్రమం అగ్నిగుండం ఏర్పాటు చేసి నిప్పుల గుండాల్లో భక్తి శ్రద్దలతో నడిచారు. అదేవిధంగా ఒరతాడు దెబ్బలు (త్రాడు తో కొట్టడం) కోసం భక్తులు ఆసక్తి కనబరిచారు.

ఈ జాతర మహోత్సవం కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు వేలాదిగా తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# అమృత్ మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్

**- మహిళలు అన్నింటిలో భాగస్వామ్యులు కావాలి**
**- మున్సిపల్ కమీషనర్ నాగరాజు**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

శుక్రవారం రోజున మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు ఆధ్వర్యములో అమృత్ మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమములో భాగంగా మహిళల భాగస్వామ్యంతో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని చొప్పదండి పట్టణములోని కుడిచెరువు ప్రాంతములో అనువైన స్థలాలనుగుర్తించిసన్నాహకసమావేశమునిర్వహించినారు . ఇట్టి సమావేశములో పురపాలక సంఘం పరిధిలోని మహిళా సంఘాల సభ్యులు కుడి చెరువు ప్రాంతములో వర్షాకాలముయందు మొక్కలను నాటి, జియో ట్యాగ్ ద్వారా వాటిని తప్పనిసరిగా రెండు సంవత్సరముల పాటు సంరక్షించాలని సూచించనైనది. మొక్కలు సక్రమముగా పెరిగేలా మహిళలు పూర్తి భాధ్యత తీసుకోవాలని ఈ కార్యక్రమము ద్వారా పట్టణములో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు, మహిళల



భాగస్వామ్యముతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మున్సిపాలిటీ లక్ష్యంగా పెట్టుకున్నదని తెలుపనైనది. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్కుమార్,జూనియర్‌సహాయకులు ఎ.అంజయ్య (ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్), ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివాణి, మెప్మా ఏడిఎంసి మల్లీశ్వరి, ఆర్పిలు, వార్డు అధికారులుఎన్.మహేష్,కె. లక్ష్మయ్య, పట్టణ పరిధిలోని మహిళా సంఘాల నుండి సభ్యులు పాల్గొన్నారు.

## హోంగార్డును అభినందించి సన్మానించిన ఎమ్మెల్యే సత్యం


చొప్పదండి(జనసముద్రం న్యూస్)

హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి విచ్చేసిన చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన వృద్ధ భక్తురాలు బండారి శంకరమ్మ అస్వస్థతకు గురికాగా లేడీ హోంగార్డు కేసరి స్వరూప తన భుజాలపై మోసుకెళ్ళి 108లో జగిత్యాల ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించిన విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆమెను శాలువాతో సత్కరించిప్రోత్సాహకంగానగదుఅందించారు.



ఆయన వెంట కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.23)
జనసముద్రం న్యూస్ భువనగిరి:

తెలంగాణ ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోలశ్యామ్‌గౌడ్,గడ్డం బాలకృష్ణ గౌడ్,బింగి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సోమ శివ కుమార్,దేశం విజయ్,జిట్టా జశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ యజమానులు ప్రజలకు శుద్ధ జలం అందించాలి
## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:

వాటర్ ప్లాంట్ యజమానులు ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధ జలం అందించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. పాత పాల్వంచలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన కామాక్షి ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను కొత్వాల, ప్రారంభించారు
ఈ సందర్భంగా కొత్వాలమాట్లాడుతూ నీటి పరిశుభ్రత వలన రోగాలు ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చన్నారు.
ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ యజమాని ముదిగొండ సాంబశివరావు, పలువురు రజక సంఘం




నాయకులు, గోవిందరావు కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి,ఎస్ కే చాంద్ పాషా, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్ హాస్పిటల్ వారి ఎండోస్కోపీ డిపార్ట్మెంట్ ను ముఖ్యఅతిథిగా వచ్చి ప్రారంభించిన కార్పొరేటర్



జనసముద్రం న్యూస్,కూకట్పల్లి ప్రతినిధి,మే 24

కూకట్పల్లి పరిధిలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న ప్రసాద్ హాస్పిటల్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన ఎండోస్కోపీ డిపార్ట్మెంట్ ను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు **. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,**
ప్రసాద్ హాస్పిటల్ వారు సామాన్య ప్రజలకు కూడా అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని ధృడ నిశ్చయంతో,ప్రజలందరికీ ఉపయోగపడేలా ఎండోస్కోపీ విభాగాన్ని ప్రారంభించడం జరిగింది అని, హైదర్ నగర్ డివిజన్ ప్రజలు మరియు దగ్గరలో ఉన్న ప్రజానీకం ఈ సౌకర్యాలను సద్వినియోగ పరుచుకోవాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష్ చౌదరి ఎండోస్కోపీ విభాగం డాక్టర్ శ్రీ కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాది శుభకార్యలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి





జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే24)

తాండుర్ పట్టణం లో జరిగిన పలు వివాహాది శుభకార్యాలలో పాల్గోని నూతన వధూవరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి విరితో పాటు నర్సిములు,బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి,మాజి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,చందు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టెమ్మ కు నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:

శుక్రవారంనాడు ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్, మారుతీ నగర్ కి చెందిన ఆడెపు.చిట్టెమ్మ (75), నిన్న శుక్రవారం నాడు ఉదయం వారి స్వగృహం లో అనారోగ్యం తో మృతి చెందారు. కాగా వారి మృతదేహాన్ని భూక్యా.సురేష్ నాయక్ సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేశిరెడ్డి, వెంపటికోటయ్య,ఉపేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పామిడి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

జనసముద్రం న్యూస్ మే 23 ( పామిడి)

పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, డాక్టర్లు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉండడం, వివిధ సేవలు ఎలా అమలు చేస్తున్నారు, రోగులతో కూడా మాట్లాడడం జరిగిందన్నారు.
ఆసుపత్రికి ఎక్కువమంది రోగులు వస్తున్నారని, లక్ష్యానికన్నా 120 శాతం ఎక్కువ చేస్తున్నారని, శస్త్రచికిత్సలు, సర్జికల్ ప్రొసీజర్స్ పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. నెలరోజుల క్రితమే ఆస్పత్రికి గైనకాలజిస్ట్ ని నియమించడం జరిగిందని, ఆస్పత్రిలో స్కానింగ్ పెరగాలని, డెలివరీలు నెలకి 30 జరగాలన్నారు. పర్యవేక్షణలో లోపదోషాల పట్ల డిసిహెచ్ఎస్ కి కొన్ని సూచనలు జారీ చేశారు. ఇక్కడ ఫార్మసీలో కొన్ని డేటా అప్డేషన్ ఎప్పటికప్పుడు లేదని, వైద్య సేవలకు సంబంధించి కూడా అప్డేషన్ చేస్తే ప్రజలకి కొన్ని లాభాలు వస్తాయని, ఆస్పత్రికి కూడా ఆర్థిక సహాయం వస్తుందన్నారు. జిల్లాలోని అన్ని సిహెచ్సిలలో కూడా డైట్ కాంట్రాక్ట్ ఫైనలైజ్ చేస్తామన్నారు. జిల్లాలో వివిధ సిహెచ్సిలు, ఏరియా ఆస్పత్రులలో కూడా నియోజకవర్గ ప్రత్యేక






అధికారులు కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి వారికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.
ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు సజావుగా చేరుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.
సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వాటర్ సంప్ ని, తాగునీటి ట్యాంక్ ని, పోస్ట్మార్టర్ గది, బయో మెడికల్ వేస్ట్ రూమ్, మందులు ఇచ్చు గది, ఫార్మసి స్టోర్ రూమ్, ఓపి, ఆపరేషన్ థియేటర్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, పీడియాట్రిక్ వార్డ్, మాత శిశు కేంద్రం, తదితర వార్డులను జిల్లా కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, బయోవేస్ట్ ని కాల్చరాదన్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్యులు ఎలా చూసుకున్నారు, ఎలాంటి వైద్యం చేశారు, ఎప్పుడు వచ్చారు, వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు, మందులు అన్ని ఇస్తున్నారా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అదనంగా పీడియాట్రిక్ బెడ్లను ఏర్పాటు చేయాలని రోగులు కోరగా, నర్స్ ల రూమ్ ఒకటి తగ్గించి అక్కడ అదనంగా బెడ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
శానిటేషన్ సిబ్బందికి శుభ్రం చేసేందుకు అవసరమైన మెటీరియల్ ఇవ్వాలన్నారు.
ఆస్పత్రిలో లోపదోషాలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు చేయాలన ఆదేశించారు.
ఈకార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, మెడికల్ అధికారి డా.శివకార్తీక్‌రెడ్డి,డా.మహేష్,హెడ్ నర్స్ శివకుమారి, డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై కాలనీవాసులతో కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 24

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలోని బాలాజీ బ్లిస్స్ వద్ద నెలకొన్న పలు సమస్యలుమరియువాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో మరియు అధికారులతో కలసి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బృందావన్ కాలనీలోని బాలాజీ బ్లిస్స్ వద్ద నెలకొన్న పలు సమస్యలు మరియు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలిసి భాగ్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీసు లో కాలనీ వాసులతో మరియు అధికారులతో కలసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పడం జరిగింది, అలానే వీధి దీపాల సమస్యను కూడా వెంటనే సరిచేయాలని అలానే, కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు మరియు వాటి
పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన



పలు అభివృద్ధి పనులపై డిపార్ట్మెంట్ వారిని సమన్వయ పరచి, ప్రతి సమస్యను వివరించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని చెప్పడం జరిగింది, అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు.
ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకుతీసుకువెళతుసమస్యరహితఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది, అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

## తాండూరు నిరుద్యోగ యువతకు ఉత్తమ భవిష్యత్తు అందించడమే నా ధ్యేయం - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**- తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**
**- ఈ నెల 29న బిఎమ్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే "మెగా జాబ్ మేళా "పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీఎంఆర్**
**- మెగా జాబ్ మేళాను నేతలు జయప్రదం చేయాలి**

జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే24)

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు.
ఈజీఎమ్ఎమ్ వారి ఆధ్వర్యంలో దాదాపు 50 కంపెనీల ద్వారా 10వేల ఉద్యోగాలు భర్తి చేయనున్నట్లు తెలిపారు.ఎస్.ఎస్.సి,ఇంటర్,డిగ్రీ, పీజీ, బీటెక్ చదివిన నిరుద్యోగులు పాల్గొనవచ్చని



తెలిపారు.
నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి నిరుద్యోగులు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేసారు. నేను గతంలో కూడా పరిగిలో 3వేల మంది ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగ యువకులకు బిఎమ్ఆర్ కోచింగ్ సెంటర్ ద్వారా వంద రోజులు మంచి ఫ్యాకల్టీతో కోచింగ్ ఇచ్చానని తెలిపారు.
గత రెండు నెలల క్రితం ఫాక్స్ కాన్ కంపెనీ వారితో తాండూరు క్యాంప్ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించానని తెలిపారు.నియోజకవర్గంలో ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగం ఇచ్చే విధంగా కృషి చేస్తున్నానని తెలియజేసారు.మా పార్టీ నాయకులు, అన్ని వ్యాపార, కుల సంఘాల నాయకులు గ్రామాల్లో ఈ జాబ్ మేళా గురించి యువతి, యువకులకు వివరించి విజయవంతం చేయాలని అన్నారు.
అందరూ మీ సొంత ప్రోగ్రాం అనుకుని, అందరికి ఉద్యోగం వచ్చే విధంగా పత్రిక, మీడియా సోదరులు కూడా కృషి చేయాలని అన్నారు.
ఈ పత్రిక సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులుపాల్గొన్నారు.

## కేరళ తరహాలో కౌలు రైతుల గుర్తింపు చట్టం చేయాలి
## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

జనసముద్రం న్యూస్, (మే24)
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రం లో కేరళ తరహాలో కౌలు రైతుల గుర్తింపు చట్టం తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామం లో గుడ్డూరు వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ రైతు సదస్సులో రాంబాబు మాట్లాడుతూ 2011 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు లైసెన్స్ డు సాగు దారుల చట్టం తీసుకువచ్చింది అని 2014 నుంచి తెలంగాణ రాష్ట్రం లో ఆ చట్టం అమలు చేయకపోవడం వల్ల కౌలు రైతులు ప్రభుత్వం నుంచి, బ్యాంకులు నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం పోందడం లేదు అన్నారు, పంట అమ్మకం లో కూడా భూ యజమానులు పై ఆధారపడి విక్రయం చేస్తున్నారు అని అన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ యజమానులు తోపాటు కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని వాగ్దానం చేసి నేడు అమలు చేయడం లేదని అన్నారు, తెలంగాణ రాష్ట్రం లో నలభై శాతం కౌలు రైతులు సేద్యం లో ఉన్న సందర్భం లో కౌలు రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేయకుండా రైతులు సమస్యలు పరిష్కారం కావు అన్నారు,కేరళ తరహాలో గ్రామ పంచాయతీ లోనే భూ యజమానులు తో సంబంధం



లేకుండా కౌలు రైతుల నమోదు చేసి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, గుర్తింపు కార్డులు ఆదరంగా కౌలు రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని,బ్యాంకురుణంమంజూరుచేయాలనిఅన్నారు .గ్రామ పంచాయతీ సచివాలయం ఆధ్వర్యంలో పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు, తోపుడు బండ్లు పైన పండ్లు కూరగాయలు, ఆకుకూరలు , బజ్జి బోండాలు అమ్మే వారికి బ్యాంకులో ముద్రా రుణాలు ఇస్తున్నాయి గానీ , సంవత్సరం కాలం సాగు చేసి పంటలు పండించే కౌలు రైతులకు బ్యాంకు గడప తొక్కే అవకాశం లేని దుస్థితి కౌలు,పేద రైతులు ఎదుర్కొంటున్నారు అని రాంబాబు అన్నారు, కేంద్ర ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా కేరళ కౌలు రైతుల చట్టం ఆదర్శ గా ఉందని ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం కౌలు రైతుల సమస్యలు పరిష్కారం కోసం కేరళ తరహాలో కౌలు రైతుల గుర్తింపు చట్టం తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి తుళ్ళూరు రమేష్, మహిళా రైతు జిల్లా కో కన్వీనర్ గుడ్డూరి ఉమా, మాజీ ఎంపిటిసి పత్తి రాధా కృష్ణ, తూళ్లూరు వెంకటేశ్వరరావు, తాళ్లూరి వెంకటేశ్వరరావు ,మందా
వెంకటేశ్వరరావు,నల్లమోతు సురేష్, , గుడ్డూరి నాగేశ్వరరావు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు మందా వెంకటేశ్వరరావు,కార్యదర్శితళ్ళూరు వెంకటేశ్వరరావు తోపాటు పది మంది సభ్యులను ఎన్నుకొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram